

Dr.G.Rajesh
CMD INB MEDIA GROUP


TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 139 ఎడిటర్ : జి.రాజేష్ శుక్రవారం 14 ఆగష్టు 2026 పేజీలు : 6 వెల రూ. 4.00


## మైనార్టీ రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే

- కొందరు 4శాతం రిజర్వేషన్లపై కోర్టు మెట్లెక్కారు
- ఇంటింటికీ వెళ్లి ఓట్ల గల్లంతును పరిశీలించండి
- మైనార్టీల ప్రతిభా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్‌ఐఎన్‌బిటైమ్స్
ముస్లిం మైనారిటీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ముస్లింలకు కాంగ్రెస్ 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, వీటిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ల రద్దు కోసం అత్యున్నత న్యాయస్థానాల వరకూ వెళ్లారని ముఖ్యమంత్రి విమర్శించారు. అయినా చిత్తశుద్ధితో కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మైనారిటీల ప్రతిభా సదస్సుకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన పలువురు మైనారిటీలకు అవార్డులు ప్రదానం చేశారు.

## ఆందోళన వద్దు

-అర్హులందరికీ నేతన్నల సేవలో అందిస్తాం
-కొత్త దరఖాస్తుదారులకు ఈనెల 20లోగా ఆర్థిక సాయం
-రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



## పిల్లల ఆరోగ్యంపై ఆటలొద్దు

- ఆహార పదార్థాల ప్యాకెట్లపై లేబుల్ వేయాల్సిందే
- మీరు కాకపోతే మేమే ఆ పని చేస్తాం
- కేంద్రానికి సుప్రీం కోర్టు చురకలు

2లో



## ప్రజారోగ్యానికి సవాలుగా మారిన ఊబకాయం

- రాష్ట్రంలో ప్రతి ఇద్దరిలో ఒకరికి అధిక బరువు
- మహిళల్లోనే అత్యధికంగా ఉండడంపై ఆందోళన
- నియంత్రణ కోసం జాయింట్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

మిగతా 2లో

అమరావతి, ఐఎన్‌బిటైమ్స్
: తీవ్ర స్థాయిలో ఉన్న ఊబకాయ సమస్య రాష్ట్ర ప్రజారోగ్యానికి సవాల్ విసురుతోశీదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్ర రూపం దాలుస్తోన్న ఊబకాయ సమస్యను ఎదుర్కొనేందుకు జాయింట్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆరోగ్య శాఖతోపాటు విద్య, క్రీడలు, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖలను ఇందులో భాగస్వామ్యం చేస్తామని చెప్పారు. విజయవాడలో గురువారం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఆధ్వర్యంలో ఊబకాయం, జీవక్రియ ఆరోగ్యంపై నిర్వహించిన రాష్ట్రస్థాయి బహుళరంగ




## పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుపై అధ్యయనం

-విద్యుత్ సంస్థలపై రుణ భారం తగ్గించేలా నిరంతర చర్యలు
-విద్యుత్ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

మిగతా 2లో పేజీలో



ప్రభుత్వ నిర్లక్ష్యంతో

## ఆగిన కళ్యాణలక్ష్మి



- పేదింటి పిల్లలకు శాపంగా మారిన కాంగ్రెస్ తీరు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రాంతీయ విమాన కనెక్టివిటీ

## మరింత బలోపేతం



- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- విజయవాడ--వారణాసి విమాన సర్వీసులు ప్రారంభం

# అమరావతి రైతులది త్యాగమే కాదు.. స్ఫూర్తి కూడా



మిగతా 2లో


- వారే లేకుంటే అమరావతే లేదన్నది సత్యం
- రైతులను భాగస్వాములను చేసేందుకే ల్యాండ్ పూలింగ్
- గ్రాఫిక్స్ అన్నవారికి చెంపపెట్టులా నిర్మాణాలు
- సైబరాబాద్ స్ఫూర్తితో అమరావతి నిర్మాణానికి అడుగు
- అమరావతి నిర్మాణం రాష్ట్ర భవిష్యత్‌కు ప్రతీక స్టీల్ బ్రిడ్జ్ ప్రారంభంలో సీఎం చంద్రబాబు

అమరావతి, ఐఎన్‌బిటైమ్స్అమరావతి రైతులది త్యాగమే కాదు.. స్ఫూర్తి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వారు ముందుకు రాకుంటే ఇవాళ రాజధాని నిర్మాణాన్ని ఊహించ లేమని అన్నారు. గత ప్రభుత్వం వారిని కేసులతో అనేక ఇబ్బందులకు గురిచేసినా, రాజధాని కోసం త్యాగాలకు వెరవలేదని అన్నారు. రాజధాని అమరావతిని కలిపే ప్రధాన రహదారి సీడ్ యాక్సెస్ రోడ్డు ఈ-3ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. సీడ్ యాక్సెస్ రోడ్డును అనుసంధానించే స్టీల్ బ్రిడ్జీల ప్రారంభానికి సూచికగా ఉండవల్లి వద్ద శిలాఫలకాన్ని చంద్ర బాబు ఆవిష్కరించారు. అనంతరం కాలినడకన వెళ్లి స్టీల్ బ్రిడ్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు హాజరైన రైతులు, స్థానికులను ఉద్దేశించి సీఎం మాట్లాడారు.
రాష్ట్ర విభజన తర్వాత ఏమవుతుందో తెలియని స్థితిలో అందరం ఉన్నామని, రాజధాని ఎక్కడ నిర్మించాలో అర్థం కాని పరిస్థితి అన్నారు. శివరామకృష్ణ ఆధ్వర్యంలో కమిటీ వేశారు. మెజారిటీ ప్రజలు అమరావతినే సూచించారు.

## సమగ్ర ఏనుగు సంరక్షణ ప్రణాళిక

- ఏనుగుల సంరక్షణతో పాటు జీవనోపాధి
- ఏనుగులతో పంటనష్టం, ప్రాణనష్టంపై ఆందోళన
- కేంద్ర పర్యావరణ సహాయక శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్

2లో



విశాఖపట్నం
ఏనుగుల సంరక్షణతో పాటు ప్రజల ప్రాణాలు, జీవనోపాధి రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర పర్యావరణ సహాయక శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ తెలిపారు. విశాఖలో జరిగిన ప్రపంచ ఏనుగుల దినోత్సవం-2026 ప్రారంభోత్సవ

# ప్రాంతీయ విమాన కనెక్టివిటీ మరింత బలోపేతం




విజయవాడ,: ఆంధ్రప్రదేశ్ ప్రజల కు మరో కీలక విమాన కనెక్టివిటీ అందుబాటులోకి వచ్చింది. విజయవాడ అంత ర్జాతీ య విమానాశ్రయం నుంచి పవిత్ర కాశీ నగరం వారణాసికి నేరుగా విమాన సర్వీసులు గురువారం ప్రారంభమయ్యాయి.కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ నూతన విమాన సర్వీసులను వర్చువల్‌గా ప్రారంభించారు. విజయవాడ-వారణాసి మధ్య నేరుగా విమాన సర్వీసులు ప్రారంభం కావడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కాశీ యాత్ర మరింత సులభతరం కానుంది.వారణాసి దేశంలోని అత్యంత ప్రముఖ ఆధ్యాత్మిక,

పర్యాటక కేంద్రాల్లో ఒకటి. శ్రీ కాశీ విశ్వనాథుడిని దర్శించుకునే భక్తులతో పాటు, విద్య, వ్యాపారం, పర్యాటకం, సాంస్కృతిక అవసరాల కోసం ప్రయాణించే వారికి ఈ నేరుగా విమాన కనెక్టివిటీ ఎంతో ప్రయోజనకరంగా ఉండనుంది. కాగా ఈ విమాన సర్వీసులు వారానికి మూడు రోజుల పాటు మంగళవారం, గురువారం, శనివారం అందుబాటులో ఉంటాయి.

# సమగ్ర ఏనుగు సంరక్షణ ప్రణాళిక

కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. మానవ-ఏనుగు మధ్య ఘర్షణలు తీవ్రమైన సమస్యగా మారాయన్నారు. దీనికి తాత్కాలిక చర్యలకంటే శాస్త్రీయ పరిశోధన ఆధారిత సమగ్ర ప్రణాళిక అవసరమని తెలిపారు. ఏనుగుల సంరక్షణలో పురోగతి సాధించినప్పటికీ పంట నష్టం, ప్రాణనష్టం, అలాగే ఏనుగుల మృతి వంటి ఘటనలు పెరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సమగ్ర ఏనుగు సంరక్షణ ప్రణాళికను రూపొందించిందని కేంద్ర మంత్రి వెల్లడించారు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని పెంపొందిస్తూ బందీ ఏనుగుల డీఎన్ఏ డేటాబేస్‌తో పాటు ఏనుగుల కదలికలను పర్యవేక్షించే 'గజ సూచన' యాప్‌ను వినియోగిస్తున్నామని తెలిపారు. ఘర్షణలను తగ్గించడంలో ఏనుగుల ప్రవర్తనపై అధ్యయనానికి ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఏనుగుల మృతిని నివారించేందుకు రైల్వే శాఖతో సమన్వయంగా ప్రమాదకర ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు, ఫెన్సింగ్, హెచ్చరిక వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు. విద్యుత్ లైన్ల కారణంగా జరిగే ప్రమాదాలను తగ్గించేందుకు కూడా అవసరమైన చర్యలు చేపడుతున్నామని అన్నారు. సిక్కిం, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లో మూడు కొత్త ఏనుగు రిజర్వులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఘర్షణలకు ఒకే విధమైన పరిష్కారం ఉండదని, ప్రాంతాలవారీగా కారణాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తాత్కాలిక చర్యలకు పరిమితం కాకుండా ముందస్తు అంచనా ఆధారిత వ్యవస్థ అవసరమని చెప్పుకొచ్చారు. వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సేకరించిన డేటా ఆధారంగా ప్రమాద ప్రాంతాలను గుర్తిస్తున్నామని కేంద్ర మంత్రి అన్నారు.

# పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుపై అధ్యయనం

అమరావతి, రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంతోపాటు, తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చేలా సమగ్ర ప్రణాళికలను తయారు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని 130 రిజర్వాయర్ల వద్ద పంప్డ్ స్టోరేజ్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఉన్న అవకాశాలు, సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలన్నారు. పోలవరం వద్ద పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటుపై వచ్చిన ప్రతిపాదన ప్రస్తావనకు వచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రి ఈ సూచన చేశారు. ఈ మేరకు అధ్యయనం చేయడంతోపాటు ఎకనమిక్ ఫీజిబిలిటీపై స్టడీ చేయాలన్నారు.

ఇక ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఉన్నందున్న వివిధ రిజర్వాయర్లు ప్రాజెక్టుల్లో విద్యుత్ ఉత్పత్తి కష్టసాధ్యం కావచ్చనే అంశాన్ని ప్రస్తావిస్తూ విద్యుత్ ఉత్పత్తికి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పారిశ్రామికీకరణ వేగం పుంజుకోవడంతో పాటు ప్రతి ఆరేళ్లకూ విద్యుత్ వినియోగం రెట్టింపు అవుతుందని దానికి అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అదే సమయంలో విద్యుత్ పంపిణీ నష్టాలను మరింత తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు.

# ఇసిఐ పేరుతో ఫేక్ మెసేజ్‌లు

## అప్రమత్తంగా ఉండాలన్న సిఇవో

హైదరాబాద్,ఆగస్ట్13 ఈసీఐ పేరుతో ఓటర్లకు మోసపూరిత సందేశాలను సైబర్ మోసగాళ్లు పంపిస్తున్నారని తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఓటర్ వివరాలు సరిపోలడం లేదంటూ ఫేక్ మెసేజ్‌లు వస్తున్నాయని.. వీటిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దరఖాస్తు తిరస్కరణ పేరుతో రూ.5లు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. వాట్సాప్ లింక్ ద్వారా దరఖాస్తు నింపాలని కోరుతున్నారని తెలిపారు. బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్, అ÷ఎ, ం÷ుఓ ఖఎఔలను సైబర్ నేరగాళ్లు అడుగుతున్నారని సీఈవో తెలిపారు. ఇలాంటి మెసేజ్‌లు ఇఅఎ, తెలంగాణ అఇక్ష కార్యాలయం నుంచి రావని స్పష్టం చేశారు. ఫేక్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించొద్దని సూచించారు. మోసపూరిత సందేశాలు వస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఈవో సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రజారోగ్యానికి సవాలుగా మారిన ఊబకాయం

భాగస్వామ్యుల సదస్సులో మంత్రి మాట్లాడారు. జీవనశైలిలో వస్తోన్న మార్పుల కారణంగా ఊబకాయం ప్రధాన ప్రజారోగ్య సవాల్‌గా మారుతోందని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. సంపద పెరుగుతున్న వేగం కంటే ఊబకాయం విస్తరిస్తున్న వేగం ఎక్కువగా ఉందన్నారు. పరిశ్రమల అభివృద్ధి, ఆర్థిక ప్రగతితో జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నప్పటికీ మారుతున్న ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గడం వంటి కారణాలతో ఊబకాయం సమస్య తీవ్రతరమవుతోందని చెప్పారు. దీనిని నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఆరోగ్యంతోపాటు ఉత్పాదకత, ఆర్థిక ప్రగతిపైనా ప్రభావం పడుతుందని వివరించారు.

**పెరుగుతున్న స్థూలకాయులు:**
ప్రపంచ వ్యాప్తంగా అధిక బరువు ఉన్న వారి సంఖ్య అనూహ్యంగా పెరుగుతోందని, 2010 నుంచి 2030 మధ్య వీరి సంఖ్య 115 శాతం పెరిగి సుమారు 200 కోట్లకు చేరుతుందన్న అంచనాలున్నాయన్నారు. ఊబకాయంతో బాధపడే చిన్నారుల సంఖ్య నాలుగు రెట్లు పెరిగే అవకాశం ఆందోళన కలిగిస్తోందన్నారు. జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే-5 ప్రకారం దేశంలో 24 శాతం మహిళలు, 23 శాతం పురుషులు అధిక బరువుతో ఉన్నారని చెప్పారు. సర్వే-6 ప్రకారం మహిళల్లో 30.70 శాతం, పురుషుల్లో 27.30 శాతం నమోదైందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఊబకాయ పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందని మంత్రి తెలిపారు

. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-6 ప్రకారం రాష్ట్రంలో 47.90 శాతం మహిళలు, 44.40 శాతం పురుషులు అధిక బరువుతో ఉన్నారని చెప్పారు. అంటే రాష్ట్రంలో దాదాపు ప్రతి ఇద్దరిలో ఒకరు అధిక బరువుతో ఉన్నట్లేనని వివరించారు. అధిక బరువు, ఊబకాయానికి జీవనశైలిలో మార్పులు, శారీరక కదలికలు తగ్గడం, అధిక ఆహారం, అల్ట్రా ప్రాసెస్డ్ ఆహార పదార్థాల వినియోగం, చక్కెర పానీయాలు, పని ఒత్తిడి, ఎక్కువ సమయం మొబైల్ బైల్ స్క్రీన్‌ల ముందు గడపడం వంటి అంశాలు కారణమవుతున్నాయని పేర్కొన్నారు.పిల్లల్లో బహిరంగ క్రీడలు, శారీరక కార్యకలాపాలు తగ్గడం కూడా దానవు న్యను పెంచుతోందన్నారు.

# ఆందోళన వద్దు ...

అమరావతి,
నేతన్నల సేవలో పథకం కింద అర్హులందరికీ ఆర్థిక సాయం అందిస్తామని, సాంకేతిక కారణాల రీత్యా కొందరికి ఇంకా నగదు జమ కాలేదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. నేతన్నలకు ఆర్థిక మేలు కలుగజేయాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబునాయుడు నేతన్నల సేవలో పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే పలువురు నేతన్నలకు రూ.25 వేల ఆర్థిక సాయం వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామన్నారు. మిగిలిన వారికి కూడా ఆర్థిక సాయం అందజేస్తామని, అర్హులైన నేతన్నలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. ఇటీవల వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, వారికి ఈ నెల 20వ తేదీలోగా ఆర్థిక సాయం అందిస్తామని వెల్లడించారు. చేనేతల సంక్షేమం కోరే ప్రభుత్వం తమదని స్పష్టంచేశారు. అర్హులైన నేతన్నల కుటుంబాల్లో ఆనందం చూడాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. వదంతులు, తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని, ఏమైనా అనుమానాలు ఉంటే సమీపంలో చేనేత, జౌళి శాఖాధికారులను సంప్రదించాలని మంత్రి సవిత సూచించారు.

# పిల్లల ఆరోగ్యంపై ఆటలొద్దు

న్యూఢిల్లీ,ఆగస్ట్13 అధిక మోతాదులో ఉప్పు, చక్కెర, సంతృప్త కొవ్వులు ఉండే ఆహార పదార్థాల ప్యాకెట్‌లపై లేబుల్స్ ఏర్పాటు చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు గురువారం గట్టి హెచ్చరిక చేసింది. 'మీరు చేయలేకపోతే మేమే చేస్తాం' అంటూ కేంద్రానికి తేల్చి చెప్పింది. ప్రజల ఆరోగ్యానికి, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో కార్పొరేట్ ఒత్తిళ్లకు తలొగ్గకూడదని స్పష్టం చేసింది. జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ అంశంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించింది. ఆహార పదార్థాలపై హెచ్చరిక లేబుల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఈ÷ూంఎ) వ్యవహరిస్తున్న తీరుపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అధిక చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వుల గురించి అవగాహన కలిగించేందుకు ప్యాకెట్‌ల ముందు భాగంలో స్పష్టమైన హెచ్చరికలు ఉండాలని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. ఈ విషయంలో ఆహార పరిశ్రమ అభ్యంతరాలను మాత్రమే ఎఫ్ఎస్ఎస్ఏఐ పరిగణనలోకి తీసుకుందన్నారు. హార ప్యాకెట్లపై హెచ్చరిక గుర్తులకు బదులుగా అదనపు చక్కెర, సంతృప్త కొవ్వులు, ఉప్పు మొదలైన వాటిని రోజుకు ఎంతో తీసుకోవచ్చో పట్టిక రూపంలో చూపించే విధానాన్ని ఎఫ్ఎస్ఎస్ఏఐ సూచించింది. అయితే ఈ విధానం వినియోగదారులకు అవసరమైనంత అవగాహన అందించదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకున్న చర్యలపై సుప్రీంకోర్టు ప్రశ్నలు సంధించింది. గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదని, ఇప్పటివరకు ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుందని ధర్మాసనం ప్రశ్నించింది.

# అమరావతి రైతులది త్యాగమే కాదు.. స్ఫూర్తి కూడా

(మొదటి పేజి (తరువాయి)

రాజధాని లేకపోతే మనం ఏమీ చేయలేమని గ్రహించి నిర్మాణానికి సంకల్పించా.. కేవలం ఓ 50 ఎకరాల్లో భవనాలు నిర్మించవచ్చని, అయితే భవిష్యత్ ఏం కావాలన్న ప్రశ్న ఉదయించడంతో అమరావతి నిర్మాణానికి పూనుకున్నామని అన్నారు. అయితే ఇందుకోసం భూములు కావాలి కదా? మహానగరంగా ఎలా చేయాలని ఆలోచిస్తే.. ల్యాండ్‌పూలింగ్ కాన్సెప్ట్ వచ్చింది. రాజధాని నిర్మాణంలో రైతులను భాగస్వాములను చేస్తే బాగుంటుందని ఆలోచించా. ఒక్కమాట చెప్పగానే.. నన్ను నమ్మి భూములిచ్చేందుకు అన్నదాతలు ముందుకొచ్చారు. నోటిఫికేషన్ ఇచ్చిన 58 రోజుల్లోనే రైతుల నుంచి విశేష స్పందన వచ్చింది. 33వేల ఎకరాలు ఇచ్చేందుకు.. 29వేల మంది రైతులు ముందుకొచ్చారు. అమరావతి రైతాంగానికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని నాటి సంగతులను సీఎం చంద్రబాబు వివరించారు. సింగపూర్ మోడల్‌తో అమరావతిని నిర్మిస్తున్నామని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తనపై ఉన్న నమ్మకంతో ఆ ప్రభుత్వం ఉచితంగా ప్లాన్ ఇచ్చారని అన్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డుతో అమరావతికి కనెక్టివిటీ పెరగనుందని పేర్కొన్నారు. రాజధాని లేకపోతే మనం ఏమీ చేయలేమని గ్రహించా నని తెలిపారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన అమరావతి రైతులకు పాదాభివందనం చేస్తున్నానని అన్నారు. రైతులు లేకపోతే రాజధాని లేదని చెప్పుకొచ్చారు. ఆనాడు అమెరికాలో పర్యటించి.. సైబరాబాద్ రూపకల్పన చేశామని ప్రస్తావించారు. రూపాయి తీసుకోకుండా అమరావతి కోసం సింగపూర్ మాస్టర్ ప్లాన్ రూపొందించిందని సీఎం చంద్రబాబు కొనియాడారు. ఏపీకి గొప్ప చరిత్ర ఉందని తెలిపారు. అమరావతి రైతుల త్యాగమే కాదని.. స్ఫూర్తి కూడా చాలా గొప్పదని ప్రశంసించారు. నాడు రాజధాని ఎక్కడ కట్టాలనే సందిగ్ధత ఉండేదని తెలిపారు. శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఇందుకోసం ఓ కమిటీ వేశారని ప్రస్తావించారు. రాజధానిగా అమరావతినే మెజార్టీ ప్రజలు కోరుకున్నారని ప్రస్తావించారు. ప్రజల నిర్ణయం మేరకే రాజధాని అమరావతి నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు. ఆనాడు సైబరాబాద్‌ను నిర్మించామని చెప్పారు.

హైదరాబాద్ ఆదాయం పెరగడానికి తాను చేసిన అభివృద్ధే కారణమని పేర్కొన్నారు. ప్రజల నిర్ణయం మేరకే రాజధాని అమరావతిని ఎంపిక చేశామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఆనాడు హైటెక్‌సిటీ




నిర్మిస్తే కొంతమంది ఎగతాళి చేశారని అన్నారు. తలసరి ఆదాయంలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని వెల్లడించారు. హైటెక్‌సిటీ నిర్మాణం దశలోనూ ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నామని చెప్పారు. విమర్శలు పట్టించుకోకుండా సైబరాబాద్ నిర్మాణంపై దృష్టి పెట్టామని తెలిపారు. ఇప్పుడు హైదరాబాద్ ఎదుగుదల చూసి గర్వపడుతున్నామని అన్నారు. రాజధాని లేకపోతే మనం ఏమీ చేయలేమని గ్రహించానని చెప్పారు. హైదరాబాద్‌ను మించిన మహానగరాన్ని నిర్మించాలని తాము సంకల్పించామని అన్నారు. సింగపూర్ మోస్ట్‌లివబుల్ కంట్రీ.. అందుకే ఆ మోడల్ తీసుకున్నామని వెల్లడించారు. గ్రాఫిక్స్ అంటూ అమరావతిని వైసీపీ నేతలు ఎగతాళి చేశారని ధ్వజమెత్తారు. ఇప్పుడొచ్చి చూడండి.. అమరావతి ఎలా ఉందో అని ప్రశ్నించారు.

# మైనార్టీ రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుత ూ..మైనారిటీ రిజర్వేషన్లకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యతిరేకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ నేతృత్వంలోనే మైనారిటీలకు సంక్షేమం అందుతోందని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే సెక్యులర్ పార్టీ అని, హిందూ, ముస్లింలను రెండుకళ్లలా చూస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షలను నిర్వహించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఓ ఆర్ఎంపీ డాక్టర్‌ను టీజీపీఎస్సీ సభ్యుడిగా నియమించారని సీఎం ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం దేశంలో సెక్యులర్ వర్గాలకు మనుగడ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తోందని చెప్పారు. నగరంలోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో మైనారిటీస్ ఎక్స్‌లెన్స్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ఇచ్చింది. వాటిని రద్దు చేయాలని కొందరు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి చూపాలని సవాల్ విసిరాం. లౌకిక వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుంది. బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం, రూ.3కోట్ల ప్రోత్సాహకం ఇచ్చాం.


బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 నియామకాల ఊసే లేదు. ఒకసారి నియామకాలు చేపట్టినా పల్లీ, బఠానీల్లా ప్రశ్నపత్రాలు అమ్మారు. మా ప్రభుత్వం వచ్చాక టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. అందులో విద్యావంతులను నియమించాం. టీజీపీఎస్సీ ద్వారా గ్రూప్-1 పోస్టులు భర్తీ చేశాం. గ్రూప్-1 రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. అక్కడ మంచి న్యాయవాదిని పెట్టి వాదనలు వినిపించాం. తద్వారా నియామకాలు పూర్తిచేశాం. గ్రూప్ 2, 3, 4 పోస్టుల విషయంలోనూ కోర్టుల్లో పోరాడి ఉద్యోగాలు భర్తీ చేశాం'అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆగిన కళ్యాణలక్ష్మి

హైదరాబాద్,ఆగస్ట్13: రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, సంక్షేమ పథకాల పట్ల అనుసరిస్తున్న దగాకోరు విధానాల వల్లే పేదింటి ఆడపిల్లలకు ఆసరాగా నిలిచే 'కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్' పథకాలపై హైకోర్టుస్టే విధించిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతను రుజువు చేసిందని మండిపడ్డారు. పేద వర్గాలకు ఈ పథకాల ఫలాలు అందకూడదనే దుర్బుద్ధితో, కావాలని కోర్టు వ్యవహారాల్లో అలసత్వం వహించిందని విమర్శించారు. హైకోర్టులో దాఖలైన పిటిషన్ పై కౌంటర్ దాఖలు చేస్తామని గతంలో అడ్వొకేట్ జనరల్ స్పష్టం చేసినప్పటికీ, న్యాయస్థానం పలుమార్లు అవకాశం ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడం బాధ్యతారాహిత్యానికి ప్రత్యక్ష నిదర్శనమని ధ్వజమెత్తారు

# అంచలంచలుగా పెరుగుతున్న రంగారెడ్డి జిల్లా..

(ఐ ఎన్ బి టైమ్స్) ఆగస్టు13 రంగారెడ్డి: హైదరాబాద్ అర్బన్ తాలూకాలోని కొంత భాగాన్ని వేరుచేసి, మిగిలిన తాలూకాలలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలను విలీనం చేయడం ద్వారా 1978 ఆగస్టు 15న రంగారెడ్డి జిల్లా ఏర్పడింది, రంగారెడ్డి చరిత్ర కూడా హైదరాబాద్ చరిత్రే, దాని గురించే ఇక్కడ వివరంగా చెప్పబడింది. ప్రారంభ దశలో, ఈ జిల్లా పేరు హైదరాబాద్ (గ్రామీణ). తరువాత దీనిని కొండ వెంకట రంగారెడ్డి జిల్లాగా, ఆపై రంగారెడ్డి జిల్లాగా మార్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, దేశభక్తుడు దివంగత ఉప ముఖ్యమంత్రి కె.వి. రంగారెడ్డి పేరు మీదుగా దీనికి ఆ పేరు పెట్టారు.

















మధ్యయుగ ఆధునిక కాలాలలో దక్కన్‌లో వర్ధిల్లి, వివిధ రాజ్యాల ఉత్థాన పతనాలతో ఈ జిల్లా చరిత్ర విడదీయరాని విధంగా ముడిపడి ఉంది. క్రీ.శ. 1150-1323 మధ్యకాలంలో వరంగల్ కాకతీయులు ఈ ప్రాంతంలోని మొదటి ముఖ్యమైన పాలకులు. క్రీ.శ. 1323లో కాకతీయుల అధికారాన్ని అణచివేసిన మహమ్మద్-బిన్-తుగ్లక్ కొంతకాలం పాలించాడు, ఆ తర్వాత బహమనీ సుల్తానుల రాజసభ సుమారు రెండు శతాబ్దాల పాటు దక్కన్‌ను పాలించింది. వారి పతనం తరువాత, బరీద్ షాహీ రాజ్యం అధికారంలోకి వచ్చింది, కానీ తెలియని కారణాల వల్ల క్రీ.శ. 1609 నాటికి క్షీణించింది. ఆ తర్వాత గోల్కొండకు చెందిన ప్రసిద్ధ కుతుబ్ షాహీలు (1512-1687) వచ్చారు, వారి పాలన ఈ జిల్లా చరిత్రలో ఒక అద్భుతమైన అధ్యాయాన్ని ప్రారంభించింది. ఈ వంశానికి చెందిన ఐదవ వారసుడైన మహమ్మద్ కులీ పాలనలోనే, అద్భుతమైన భవనాలకు ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ నగరానికి క్రీ.శ. 1589లో పునాది వేయబడింది. అయితే, 17వ శతాబ్దం చివరి నాటికి గోల్కొండ కోట ఔరంగజేబు 1687లో ఖడ్గవిధికి చేరింది. అతను దానిని మొఘల్ సామ్రాజ్యంలో అంతర్భాగం చేసి, చిన్ ఖలీచ్ ఖాన్ (ఆసఫ్ జా)ను దక్కన్ సుబేదార్‌గా నియమించాడు. మొఘల్ చక్రవర్తి రహస్య ఆదేశాల మేరకు వచ్చిన ముబారిజ్ ఖాన్‌ను, 1724 అక్టోబర్ 11న జరిగిన ప్రసిద్ధ షకర్‌ఖేడా యుద్ధంలో ఘోరంగా ఓడించిన తరువాత, ఆసఫ్ జా దక్కన్‌కు అధిపతి అయ్యాడు. నిజాం-ఉల్-ముల్క్ ఈ యుద్ధానికి ఫత్‌ఖేరా అని పేరు మార్చాడు. ఈ యుద్ధం ఆసఫ్ జాహీ వంశ స్థాపనకు, దానితో పాటు స్వయంప్రతిపత్తి గల దక్కన్ ఏర్పాటుకు నాంది పలికింది. ఇది దక్కన్ చరిత్రలో మధ్యయుగం ముగింపును ఆధునిక యుగం ప్రారంభాన్ని కూడా సూచిస్తుంది, ఇది మొఘల్ ఆధిపత్యం అంతం ఆసఫ్ జాహీ పాలన యొక్క ఖచ్చితమైన స్థాపనతో సమానంగా ఉంది. ఆసఫ్ జాహీ-× స్థాపించిన ఈ రాజ్యం రాజవంశం. హైదరాబాద్ రాష్ట్ర పరిణామంలో అనేక సంఘటనలకు సాక్ష్యంగా నిలిచాయి. అతను నిజాం అనే బిరుదును కూడా ప్రవేశపెట్టాడు, ఇది అప్పటి నుండి ఈ రాష్ట్రంలోని తదుపరి పాలకుల వంశపారంపర్య రాజవంశ బిరుదుగా మారింది, తద్వారా అతను నిజాం వంశ స్థాపకుడయ్యాడు. 1724. ఆ తర్వాత, 1948లో భారత యూనియన్‌లో భాగమయ్యే వరకు ఈ జిల్లా నిజాం అధీనంలో భాగంగానే ఉంది. భారతదేశ రాజకీయ పటాన్ని తిరిగి గీయడం, ఒకే భాష మాట్లాడే ప్రజలను ఏకం చేసే విధంగా రాష్ట్రాల సరిహద్దులను నిర్ధారించడం విభజించడం అనే ఉద్దేశ్యంతో సార్వభౌమ, స్వతంత్ర భారత గణతంత్ర రాజ్యం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని అమలు చేసినప్పుడు, ఇది చివరకు 1956 నవంబర్ 1న విస్తరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం చేయబడింది. ఈ జిల్లా దక్కన్ పీఠభూమి మధ్య భాగంలో, 16ళీ 30'. 18ళీ 20' ఉత్తర అక్షాంశాల మధ్య, 77ళీ 30' 79ళీ 30' తూర్పు రేఖాంశాల మధ్య నెలకొని ఉంది. ఈ జిల్లాకు ఉత్తరాన మెదక్ జిల్లా, తూర్పున నల్గొండ జిల్లా, దక్షిణాన మహబూబ్‌నగర్ జిల్లా, పశ్చిమాన గుల్బర్గ జిల్లా వాయువ్యంగా కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా సరిహద్దులుగా ఉన్నాయి.

# శ్రీ చైతన్య స్కూల్ కంచికచర్లలో ఘనంగా బాధ్యతల స్వీకరణ వేడుక







ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల ఆగస్టు 13 : కంచికచర్ల స్థానిక శ్రీ చైతన్య హై స్కూల్ నందు ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పిస్తూ ఎన్నికైన విద్యార్థి నాయకత్వ బాధ్యతల స్వీకరణ వేడుక మరియు అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కంచికచర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ా.ఎ.ఎ.ా. నాయుడు స్కూల్ హెడ్ బాయ్, స్కూల్ హెడ్ గర్ల్ మరియు వివిధ బాధ్యతలు స్వీకరించిన విద్యార్థులకు గౌరవ బ్యాడ్జీలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ క్రమశిక్షణతో మెలగాలని, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, మరియు బాల బాలికలపై జరిగే నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో నాయకత్వ విలువలను పెంపొందిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన డ్రాయింగ్, వక్తృత్వ, క్రీడా పోటీల విజేతలను, చీూూూ'ం చీూ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ కు ఎంపికైన శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ సుధాకర్ , ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మత్స్యకార సాధికారతే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## యువ నాయకులు గౌతమ్ జూలకంటి

ఐ ఎన్ బి టైమ్స్, దుర్గి,ఆగస్టు 13:మత్స్యకారుల సాధికారతే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి అన్నారు. గురువారం దుర్గి మండల పరిధిలోని బుగ్గవాగు రిజర్వాయర్ వద్ద మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగ్' ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులతో కలిసి జాతీయ జెండాను చేతబూని రిజర్వాయర్‌లో పడవలపై తిరంగ్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గౌతమ్ జూలకంటి మాట్లాడుతూ విజన్--2047లో భాగంగా వికసిత భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి ప్రసాద్, ఎంపీడీవో ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ఎంపీపీ యోచురి సాయి శంకర్, గోగుల వెంకట్రామిరెడ్డి, యాగంటి నరేష్, కందుల విజయ్, మాచర్ల మాధార్, ఏసోబు, మహేష్, మందా రాంబాబు, ముత్తినేని పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణ, మంచి ప్రవర్తన పై విద్యార్థులకు అవగాహన

ఐ ఎన్ బి టైమ్స్......మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలంలోని జేండావేం కటపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున గ్రామ పోలీస్ అధికారి జె. రాజు పోలీస్ కానిస్టేబుల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలు, సోషల్ మీడియా మోసాలపై అప్రమత్తత, రోడ్డు భద్రతా నియమాలు, మంచి ప్రవర్తన మరియు బాధ్యతాయుతమైన పౌరసత్వంపై అవగాహన కల్పించేందుకు పాఠశాలలో ప్రత్యేక అవగాహన కల్పించారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులు పంపే లింకులు, మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే క్రమశిక్షణ, మంచి ప్రవర్తన, తల్లిదండ్రులు-- ఉపాధ్యాయులను గౌరవించడం వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు.

"జాగ్రత్తగా ఉండండి -- సురక్షితంగా ఉండండి -- మంచి పౌరులుగా ఎదగండి" అనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యశోధర, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# కానరాని జిల్లా పరిశ్రమల కేంద్రాలు

## .. పెరుగుతున్న నిరుద్యోగుల సంఖ్య...

ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 13 రంగారెడ్డి: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ చుట్టూ కొత్తగా నాలుగు పారిశ్రామిక పార్కులు రానున్నాయి. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న భారత్ ఆద్యోగిక్ వికాస్ యోజన (భవ్య) పథకం కింద టీజీఐఐసీ భూముల్లో త్వరలో ఇవి ఏర్పాటు కాబోతున్నాయి. మెట్రో నగరాల శివార్లలో పరిశ్రమలు ఉంటే అక్కడి యువతకు మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్న భావనతో కేంద్ర ప్రభుత్వం 'భవ్య' పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించి అమలు చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో దేశవ్యాప్తంగా వంద ఇండస్ట్రీయల్ పార్కులు నెలకొల్పాలనేది ఈ పథకం ముఖ్య లక్ష్యం.



### పరిశ్రమలకు ఆ భూమి :

ఇందులో భాగంగా వంద నుంచి వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో ఒక్కో పార్కును నెలకొల్పుతారు. కేంద్రం ఈక్విటీగా ఎకరాకు రూ.కోటి చొప్పున నిధులను ఇస్తుంది. ఆ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక పార్కుల్లో అత్యాధునిక పారిశ్రామిక మౌలిక వసతులు, సౌకర్యాలను సమకూరుస్తుంది. తదుపరి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, బహుళజాతి సంస్థలు స్థాపించనున్న పరిశ్రమలకు ఆ భూమిని కేటాయిస్తారు.

వ్యూహాత్మకంగా ప్రాంతాల ఎంపిక :భవ్య పార్కుల ఏర్పాటుకు టీజీఐఐసీ అధికారులు ఇప్పటికే నగరం చుట్టూ ఉన్న వ్యూహాత్మక ప్రాంతాలను ఎంపిక చేశారు. రవాణా సహా ఇతర సదుపాయాలు ఉండే, హైదరాబాద్‌కు 30 నుంచి 40 కిలో మీటర్ల దూరంలో టీజీఐఐసీకి ఉన్న భూములను పరిశీలించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు, కందుకూరు మండలం తిమ్మాపూర్, మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం మాదారం, యాదాద్రి-భువనగిరి జిల్లాలోని దండుమల్కాపూర్ గ్రామాలు కొత్త పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుకు అనువుగా ఉంటాయని ప్రాథమికంగా నిర్ణయానికి వచ్చారు. తిమ్మాపూర్, మాదారం గ్రామాలు ఔటర్ రింగ్‌రోడ్డుకు సమీపంలో ఉంటే ఎలిమినేడు భారత్ ఫ్యూచర్ సిటీకి ఆరేడు కిలోమీటర్ల దూరంలోనే ఉంది. హైదరాబాద్-విజయవాడ నేషనల్ హైవేపై ఉండే దండు మల్కాపూర్‌లో ఇప్పటికే కొన్ని పరిశ్రమలు కొనసాగుతున్నాయి. చకచకా కేటాయింపులు, పరిశ్రమల నిర్మాణం : కొత్తగా ఏర్పాటు కానున్న పారిశ్రామిక పార్కుల్లో పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలు, మల్టీ నేషనల్ కంపెనీలకు దరఖాస్తు చేసుకున్న వెను వెంటనే స్థలాలు కేటాయించేలా వేగంగా పరిశ్రమలు నిర్మించేలా టీజీఐఐసీ అధికారులు కార్యాచరణ రూపొందించారు. నాలుగు పారిశ్రామిక కారిడార్లలో వేటికవే భిన్నంగా ఉండేలా ముందస్తు ప్లాన్?లను సిద్ధం చేశారు. తిమ్మాపూర్ భారత్ ఫ్యూచర్ సిటీ, మహేశ్వరం పారిశ్రామికవాడకు దగ్గర్లో ఉండడంతో సెమీకండక్టర్ ఆధారిత పరిశ్రమలను స్థాపించేలా మాస్టర్‌ప్లాన్ రచించారు. మాదారంలో ఐటీ, హార్డ్‌వేర్ రంగాలకు సంబంధించిన పరిశ్రమలకు ప్రాధాన్యం ఇస్తామని టీజీఐఐసీ అధికారులు తెలిపారు. దండుమల్కాపూర్‌లో ఇంజినీరింగ్ యంత్రాలు, పరికరాలకు సంబంధించిన పరిశ్రమలు ఏర్పాటు చేస్తారు. ఎలిమినేడులో ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం అందించనున్నారు.

# మాజీ సాంఘిక సంక్షేమ శాఖ చైర్పర్సన్ రాగం సుజాత మృతి.

ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు13: రంగారెడ్డి: మాజీ సాంఘిక సంక్షేమ శాఖ బోర్డ్ చైర్పర్సన్ రాగం సుజాత యాదవ్ గురువారం కన్నుమూశారు. గత కొన్ని రోజుల నుండి ఆమె తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నది. చివరకు ఆమె గురువారం సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. గతంలో ఆమె ఎన్నో సేవలు చేసి నిరుపేద ప్రజలను మనసులు దోచుకున్న మహిళా నేతగా అంచలంచెలుగా పేరు పొందిన ఆమెకు శేరిలింగంపల్లి నియోజకవర్గం కన్నీటి పర్యంతమయ్యారు. కార్యకర్తలు అభిమానులు. భారీ సంఖ్యలో పాల్గొని చివరి చూపుగా ఆమెను చూడడానికి వెళుతున్నారు. దహన సంస్కారాలు రేపు 10 గంటలకు జరుపుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.




# మాచర్లలో నేడు 'హర్ ఘర్ తిరంగ్' ర్యాలీ




ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల, ప్రతినిధి ఆగస్టు 13: మాచర్ల పట్టణంలో శుక్రవారం 'హర్ ఘర్ తిరంగ్' ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు

.ఉదయం 10 గంటలకు రింగ్ రోడ్డు నుంచి ప్రారంభమయ్యే ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగనుంది. జాతీయ జెండా ప్రాధాన్యతను చాటిచెప్పేలా నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ప్రజలు, యువత, విద్యార్థులు, కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కార్యాలయం కోరింది.

# శేరిలింగంపల్లి జోన్ పటాన్చెరువు సర్కిల్లో జోనల్ కమిషనర్ పర్యటన.

ఐ ఎన్ బి టైమ్స్ రంగారెడ్డి ఆగస్టు 13శేరిలింగంపల్లి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ గురువారం శేరిలింగంపల్లి జోన్, పటాన్చెరు సర్కిల్ పరిధిలోని తెల్లాపూర్ వార్డులో విస్తృతంగా క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. స్థానిక పౌర మౌలిక వసతుల సమస్యలను పరిశీలించి, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో టెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల సభ్యులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. జోనల్ కమిషనర్ పరిశీలించిన ముఖ్యమైన అంశాలు ఆదేశాలు నల్లగండ్ల రోడ్డు ఎస్బిఐ బ్యాంక్ సమీపంలో ఇక్కడ రోడ్డుపై నీరు నిలిచే ప్రాంతాన్ని జోనల్ కమిషనర్ పరిశీలించారు. డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ ప్రాంతంలో కొత్త రోడ్డు మంజూరు కోసం తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలన్నారు.ఆర్.ఎమ్.సి ప్లాంట్ రోడ్ల మరమ్మతులు: ఆర్.ఎమ్.సి ప్లాంట్ సమీపంలో వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణ, సురక్షిత ప్రయాణం కోసం దెబ్బతిన్న రోడ్లకు వెంటనే ప్యాచ్ వర్క్ మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఊర్జిత్ విల్లాస్ పరిసరాలు: ఊర్జిత్ విల్లాస్ సమీపంలోని నీటి నిల్వ పాయింట్ను తనిఖీ చేశారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి ఇటీవల చేపట్టిన చర్యలను సమీక్షించి, నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు.రాజపుష్ప



రోడ్డు (ప్రమాదాల జోన్): రాజపుష్ప రోడ్డులో ప్రమాదాలు జరిగే అవకాశమున్న ప్రాంతాన్ని కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ ఉన్న ప్రస్తుత మౌలిక సదుపాయాల పరిస్థితిని సమీక్షించి, ప్రమాదాల నివారణకు అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజల సౌకర్యార్థం మెరుగైన రోడ్డు కనెక్టివిటీ కోసం మున్సిపల్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, పౌర సమస్యలను సకాలంలో పూర్తి చేసి తగిన పరిష్కారం చూపాలని జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ అధికారులను కఠినంగా ఆదేశించారు.

# భర్తని హత్య చేసిన కేసులో నిందితులు అరెస్ట్.

**- కేసుని త్వరితగతిన చేయించిన ఎస్సై, సీఐకి అభినందనలు**
**-విలేకరుల సమావేశంలో డీఎస్పీ చైతన్య వెల్లడి.**




ఐ ఎన్ బి టైమ్స్ రాజుపాలెం మండల ప్రతినిధి.
రాజుపాలెం : మూడు ముళ్ళ బంధం ముగిసిపోయింది.. నాతి చరామి నవ్వుల పాలైంది..ఏడడుగుల బంధం.. అనైతిక సంబంధ విష వలయంలో చిక్కుకొని ఓ భార్య తన భర్తని అనంతలోకాలకు పంపింది. పల్నాడు జిల్లా , రాజుపాలెం మండల కేంద్రంలో జరిగిన హత్యా సంఘటనీ రాజుపాలెం పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి కేసుని చేధించారు. ఈ మేరకు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్తెనపల్లి డీఎస్పీ చైతన్య వివరాలు వెల్లడించారు. రాజుపాలెం ఆర్ ఆర్ సెంటర్ లో నివాసం ఉంటున్న నున్సవత్ పవన్ కుమార్ నాయక్,భార్య శ్రావణ సంధ్యా భాయి లు గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు.వీరికి ఇద్దరు పిల్లలు. అయితే ఈ నెల 3 వ తేదీన భార్య శ్రావణ సంధ్యా భాయి మైనర్ బాలుడితో భర్త పవన్ కుమార్ నాయక్ నీ పెట్రోల్ పోసి మంటలు అంటించి హత్య చేసినట్లు తెలిపారు. ఈ హత్యకు రాజుపాలెం కి చెందిన డి రమేష్ ,చిట్యాల తండాకి చెందిన మూడావత్ కిరణ్ నాయక్ లు సహకరించినట్లు డివిస్పీ వివరించారు. పవన్ కుమార్ నాయక్ హత్య కేసులో అరెస్ట్ చేసిన ముగ్గురు నిందితులనీ కోర్టులో హాజరు పరచనున్నట్లు డీఎస్పీ చైతన్య తెలిపారు.హత్య కేసులో ఎంతో ప్రతిభని కనబరిచి సాంకేతిక ఆధారాలు సేకరించి,నిందితులు త్వరితగతిన అదుపులోకి తీసుకున్న సీఐ కిరణ్, రాజుపాలెం ఎస్ఐ సి హెచ్ మణి కృష్ణ లని డివిస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# పాఠశాల విద్యార్థులతో వ్యాసరచన పోటీలు.



ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్ట్ 13 రంగారెడ్డి:
80వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని,నీలం రాజశేఖర్ రెడ్డి రీసెర్చ్ సెంటర్, సి.ఆర్. ఫౌండేషన్, కొండాపూర్ ఆధ్వర్యంలోని చిల్డ్రన్స్ లైబ్రరీ సురవరం సుధాకర్ రెడ్డి లైబ్రరీ సంయుక్తంగా ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల కోసం వ్యాస రచన క్విజ్ పోటీలు నిర్వహించాయి.
5 పాఠశాలల నుండి 240 మందికి పైగా విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీల యొక్క అంశం: 79 సంవత్సరాల భారత స్వాతంత్ర్యం: మెరుగైన రేపటి కోసం యువత ఆకాంక్షలు.79 సంవత్సరాల స్వాతంత్ర్య ప్రస్థానంపై యువత ఆలోచించేలా, మెరుగైన భారతదేశం కోసం వారి ఆశయాలను వ్యక్తపరిచేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమం ఈ క్రింది వారి మార్గదర్శకత్వంలో జరిగింది:
బి.వి.విజయలక్ష్మి,కె. జ్యోత్స్న, రాజగోపాల్ రెడ్డి సభ్యులు, సురవరం సుధాకర్ రెడ్డి లైబ్రరీ ఉపసమితి
కె. అజయ్ కుమార్– కన్వీనర్, రీసెర్చ్ సెంటర్ కమిటీ. అధ్యక్షులు, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్
డా. కె. పూర్ణ చంద్ర రావు. మాజీ డైరెక్టర్, ఎన్.ఆర్.ఆర్. సెంటర్
డి. శ్రీనివాస రావు సభ్యులు
ఎస్.విజయలక్ష్మి, రంగనాయకి
తదితరులు హాజరయ్యారు .
రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ సభ్యులు శేఖర్ గోగినేని, కె. విజయలక్ష్మి,వి. ప్రసన్న ఇతరులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.వ్యాస రచన క్విజ్ పోటీల ఫలితాలు విజేతల పేర్లను ఆగస్టు15న సంబంధిత పాఠశాలల్లో జెండా వందన కార్యక్రమంలో ప్రకటిస్తారన్నారు . ఈ సందర్భంగా సురవరం సుధాకర్ రెడ్డి లైబ్రరీ కన్వీనర్ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, పాల్గొన్న విద్యార్థులందరినీ అభినందించారు. ప్రతి విద్యార్థికి పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యతను తెలియ చేశారు, విద్యార్థుల విద్యాపరమైన మరియు సర్వతోముఖ అభివృద్ధి కోసం లైబ్రరీ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
కార్యక్రమానికి వచ్చిన ఉపాధ్యాయులను కూడా విద్యార్థులలో పుస్తక పఠన అలవాట్లను ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. విద్యార్థులకు అవకాశం కల్పించినందుకు ఎన్.ఆర్.ఆర్. బృందానికి సి.ఆర్. ఫౌండేషన్కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని పాఠశాలల యాజమాన్యాలు.ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎన్.ఆర్.ఆర్. రీసెర్చ్ సెంటర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# టెస్సరాక్ట్ సంస్థకు భూకేటాయింపులపై రాజకీయం

న్యూఢిల్లీ,ఆగస్ట్13: టెస్సరాక్ట్ సంస్థకు కేటాయించిన భూములపై బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని భువనగిరి ఎంపీ చామల కిరణ్కుమార్రెడ్డి విమర్శించారు. దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ఆయన మాట్లాడారు. 'ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లో బీఆర్ఎస్ హయాంలో 54 కంపెనీలకు భూ కేటాయింపులు జరిగాయి. వారి హయాంలో ఎకరాకు రూ.30లక్షల నుంచి రూ.80లక్షల చొప్పున ఇచ్చారు. మా ప్రభుత్వం వచ్చాక 8 కంపెనీలకు భూ కేటాయింపులు జరిగాయి.

# కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ విధానాలపై సిపిఐ ప్రచార యాత్ర




ఐ ఎన్ బి టైమ్స్ పల్నాడు ప్రతినిధి ఆగస్టు 13
దాచేపల్లి : ప్రచారయాత్రలో పాల్గొన్న సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్
దేశంలో సమగ్ర ఎన్నికల సంస్కరణలు తీసుకురావాలని
సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు
ప్రజాస్వామ్య ప్రక్రియపై నమ్మకాన్ని పునరుద్ధరించడానికి మన దేశంలో తక్షణమే సమగ్ర ఎన్నికల సంస్కరణలు తీసుకురావాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బద్లావ్ జరూరీ హై – మార్పు కావాలి నినాదంతో సెప్టెంబర్ 1న చలో దిల్లీ కార్యక్రమాన్ని చేపట్టిన విషయం విదితమే. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పార్టీ ఆధ్వర్యంలో గురువారం దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని పలు ప్రధాన కూడళ్ళలో ప్రచార జాతా నిర్వహించారు. ఈ పాదయాత్రకు ముఖ్య అతిథిగా హాజరైన మారుతీ వరప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో రోజు రోజుకూ పెరుగుతున్న ధన, కండ, బల ప్రయోగాలను అరికట్టాలన్నారు. ఎన్నికల్లో పోటీ అనేది ఆర్థిక వనరులు, కార్పొరేట్ మద్దతుపై కాకుండా సిద్ధాంతాలు, ప్రజల మద్దతు బలంపైనే సాగే విధంగా ఎన్నికల్లో ప్రభుత్వ నిధులకు సంబంధించి ఇంద్రజిత్ గుప్తా కమిటీ సిఫార్సులను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛ గాను, నిష్పక్షపాతంగాను, పారదర్శకంగాను, ఎటువంటి తారుమారులకు తావు లేకుండా సాగుతుందనే సంపూర్ణ విశ్వాసం ప్రతి ఓటరులో ఉన్నప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందన్నారు. సర్ మూలంగా దేశంలోని బీహార్ పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో లక్షలాది ఓట్లను తొలగించినట్లు ఆరోపించారు తద్వారా ప్రజాస్వామ్యానికి తీరని విఘాతం కలుగుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న ఈ దశాబ్దం అంతా నిరాశ కష్టాలు ఆందోళనలకు దారి తీసినట్లు ఐనది అన్నారు ఉపాధి, అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అందిస్తామని వాగ్దానం చేసి వాటిని తుంగలో తొక్కినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవస్తలను నిర్వీర్యం చేసినట్లు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న అన్ని వర్గాల ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా వచ్చే నెల 1న దిల్లీలోని రాంలీలా మైదానంలో జరగబోయే బద్లావ్ జరూరీ హై, మార్పు కావాలి కార్యక్రమానికి ప్రజలు, కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్న విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ మాట్లాడుతూ బ్యాలెట్ పేపరు పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండు చేశారు. ధరల పెరుగుదలను అరికట్టాలని, సార్వత్రిక విద్య, ఆరోగ్యం అందుబాటులోకి తీసుకురావాలని, పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలని, మహిళా రిజర్వేషన్ ను తక్షణమే అమలు చేయాలని, కార్మికుల హక్కులను పరిరక్షించాలని, దళిత, ఆదివాసీలపై అకృత్యాలను, దాడులను నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, దాచేపల్లి మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు, పార్టీ శ్రేణులు బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, మురికిపూడి సర్వయ్య, యడ్ల భాస్కర్, శాంతి, కోటేశ్వరరావు, సయ్యద్ షైదా, ఆనంద్ కుమార్, బొమ్ముకంటి సైదమ్మ, రేవూరి రామయ్య, నేరెళ్ళ కొండలు, కోళ్ళూరి నరసింహారావు, చిన్న షైదా, రమణమ్మ, ఏఐఎస్ఎఫ్ నాయకులు దుర్గా, చంద్రశేఖర్ తో పాటు కార్యకర్తలు, కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

# టెక్స్టైల్ ల్ పార్కులో ఘోర ప్రమాదం.. ఇద్దరు మృతి



ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ ఆగష్టు 13: గీసుకొండ లోని కాకతీయ టెక్స్ టైల్ పార్క్ లో బుధవారం అర్ధరాత్రి ప్రమాదం జరిగింది. గణేశా ఎకో పెట్ కంపెనీలో షార్ట్ సర్క్యూ ట్ తో బాయిలర్ పేలినట్లు సమాచారం. ప్రమాద సమయంలో లిఫ్టులో
చిక్కుకున్న ఉత్తరప్రదేశ్ కు చెందిన సాంకేతిక నిపుణులు అభిలాష్ (30),సూర్య ప్రకాష్ (31) మృతి చెందారు. గీసుకొండ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

# బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వట్టి ఉపేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

**:- ఎర్ర యాకన్న, అధ్యక్షులు,టిడబ్ల్యూజేఎఫ్**



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 13
కూకట్పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ రోడ్1 కేపీహెచ్బి కమ్యూనిటీ హాల్ లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వట్టి ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) కూకట్పల్లి అధ్యక్షులు ఎర్ర యాకయ్య హాజరై శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి టిడబ్ల్యూ జేఎఫ్ ప్రధాన కార్యదర్శి అంజిబాబు నాగుల (జనరల్ సెక్రటరీ), కార్యవర్గ సభ్యులు సుజాత, సభ్యులు వీరన్న తదితరులు పాల్గొన్నారు.